ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 25-08-2025 పేజీలు : 8

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 24:

వరంగల్ నగరంలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీలు, ఖాళీ ప్లాట్లు, చెరువులు, కుంటలలో నీరు నిలిచి ఉండడం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొన్ని కాలనీలతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలు రాత్రి సమయంలో జాగారం చేయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. వర్షాకాలంలో డెంగీ, మలేరియా, విషజ్వరాలు పెరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే హెచ్చరించినా ఇక్కడి సిబ్బంది పట్టించుకోకపోవడంతో దోమల బెడద అధికమవున్నట్టు తెలుస్తోంది. మునిసిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలు వరంగల్ ట్రైసిటీసతోపాటు విలీన గ్రామాల్లో ప్రతీ ఇంటి నిండా జ్వరపీడితులే కనిపిస్తున్నారు. గత యేడాది ట్రైసిటీలో 128 డెంగీ, 24 మలేరియా కేసులు నమోదు కాగా, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటికే నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు ప్రజలు క్యూ కడుతున్నారు. ఇప్పటికే 55 డెంగీ కేసులు నమోదైనట్టు తెలిసింది. ఇంట్లో ఒక్కరికి జ్వరం సోకిందంటే అందరికీ సోకుతోంది. కొన్ని ఇళ్లలో డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, జలుబు, దగ్గుతోపాటు చివరికి ప్లేట్‌లైట్స్ తగ్గిపోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మలేరియా సిబ్బంది బాధ్యతారాహిత్యంతో ఇదంతా జరుగుతోందని ప్రజలు భావిస్తున్నారు.

మిగతా 8లో...

# గుయ్.. గుయ్..





## రెడ్డి సామాజికవర్గ సంక్షేమానికి
# రాష్ట్ర ప్రభుత్వం కృషి
### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, ఆగస్ట్ 24 (ప్రజా జ్యోతి)
రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రెడ్డి గార్డెన్ లో సొసైటీ 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డిలు హాజరయ్యారు. 13 మంది వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు, 33 మంది పేదరెడ్డి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున మొత్తం రూ.66 వేలు ప్రోత్సాకంగా అందించారు. రైతులకు టార్పాలిన్లు అందజేశారు.

మిగతా 3లో...

# కొత్త ‘రేషన్’

**27 వేల నూతన కార్డుదారులకు తొలిసారి సన్నబియ్యం**

**జిల్లాలో మొత్తం రేషన్ కార్డులు 2,70,731**

మహబూబాబాద్ ఆగస్టు 24 : జిల్లాలో కొత్త రేషన్‌కార్డులు పొందిన పేదలకు సెప్టెంబర్ నెల నుంచి సన్నబియ్యం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కార్డుదారుకుల రేషన్ కోటా కూడా కేటాయించి, విడుదల చేశారు. దీంతో వచ్చేనెల నుంచి కొత్త కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గత జూన్, జూలై, ఆగస్టు నెలకు సంబంధించిన రేషన్ బియ్యం అందించడం జరిగింది. ఈ సారి ఒక నెలకు సంబంధించిన రేషన్ బియ్యం మాత్రమే చౌకదారుల దుకాణం నుంచి అందించనున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు దారులకు ఒక చేతి సంచిని కూడా ఉచితంగా అందించనుంది. కొత్త కార్డుదారులకూ రేషన్ అందుతుండడంతో లబ్ధిదా రులు ఆనందంతో ఉన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తోంది. గత మూడు నెలలకు సంబంధించిన రేషన్‌బియ్య జూన్‌లో అందించగా ఈ సారి ఒకే నెలకు సెప్టెంబర్ నెలకు సంబంధించిన కోటా విడుదల చేసింది.

# తిరుమలాయపల్లిలో పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ ఇంట్లో యూరియా బస్తాలు అక్రమ నిల్వ

**యూరియా బస్తాల కోసం ఆందోళన చేసిన రైతులు**

**ఎలాంటి బిల్లులు లేకుండా 26 బస్తాల ఇంట్లో అక్రమ నిలువ చేసిన డైరెక్టర్ దొంతర బోయిన యాదగిరి**

**రైతుల ఆందోళనతో పది బస్తాలను సొసైటీకి తరలించిన డైరెక్టర్**

**రైతుల సమక్షంలో పంచనామా చేసి 6 ఏ కేసు నమోదు చేసిన ఏవో వీరభద్రం**

**రాయపర్తి ఆగస్టు 24 ప్రజాజ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని తిరుమలయ్య పెల్లి గ్రామంలో ఆదివారం పిఏసిఎస్ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 26 యూరియా బస్తాలు పంచకుండా నిల్వ చేసుకున్నడ నే ఆరోపణ మేరకు పీ ఏ సిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి, సీఈవో సోమిరెడ్డి ఏఈఓ కావ్య, ఏవో వీరభద్రం పంపిణీ సెంటర్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు. మొత్తం 44 4 బస్తాల స్టాక్ నుండి గన్నారం గ్రామానికి 100 బస్తాలు పోగా మిగతా 200 భస్తాలకు తిరుమలయ పల్లి గ్రామ రైతులకు కూపన్లు ఇచ్చినట్లు తెలిపారు. కాగా స్టాక్ రిజిస్టర్ పంపిణీ రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్ పంపిణీ రిజిస్టర్ చెక్ చేయగా మొత్తం బస్తాలలో 26 బస్తాలు తక్కువగా ఉన్నట్లు తేలింది. దీంతో ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా యూరియాను నిలువ చేసుకున్న పిఏసిఎస్ డైరెక్టర్ దొంతర బోయిన



యాదగిరిపై రైతుల సమక్షంలో విచారణ చేసి యూరియా బస్తాలను సిజ్ చేసి 6ఏ కేసు నమోదు చేసినట్లు ఏవో వీరభద్రం తెలిపారు. కాగా వచ్చిన బస్తాలన్నీ బిఆర్ఎస్ నాయకుల ఇండ్లలోకి వెళ్తున్నాయని, కాంగ్రెస్ నాయకులు అందడం లేదని రైతులు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుమలయ పల్లి, గన్నారం రైతులు పాల్గొన్నారు.

# దశదిన కర్మకి కొమ్మూరి జంగా రాఘవరెడ్డి

**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట**

మండలంలోని కేవీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మడికొండ అండాలు దశ దిన కర్మకి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జంగా రాఘవరెడ్డి, హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా బనుక శివరాజ్ యాదవ్, గంగం నరసింహారెడ్డి, భూక్యా జయరాం నాయక్,రాజబోయిన లక్ష్మీనారాయణ, బైరాగోని ఆంజనేయులు,వగలబోయిన యాదగిరి, మచ్చా వరలక్ష్మి,బాల్ సింగ్ నాయక్, కన్నెబోయిన రామకృష్ణ, ఆంగోత్ రవి నాయక్,ప్రజ్ఞాపురం శ్రీధర్, కొన్నే తిరుపతి, దన్నారపు వీరారెడ్డి, తీగుల భూపతి రెడ్డి, ఇరుగు



కృష్ణమూర్తి, పలు గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో వున్న కుటుంబానికి అండగా అక్షర యోధులు



**కొత్తగూడ ఆగస్టు 24 ప్రజాజ్యోతి**

మృతుడు సందీప్ కుటుంబానికి అండగా నిలిచిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల కమిటీ అధ్యక్షులు షేక్ సల్మాన్ ఆధ్వర్యంలో ఒక క్వింటన్ 25 కిలోలు బియ్యంను కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ చేతుల మీదగా బాధిత కుటుంబాలకు అందచేశారు ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ%ో%జర్నలిస్టులు కేవలం వార్తలు రాసేవాళ్లు కాదు,ప్రజల కష్టాల్లో ముందుండి అండగా నిలిచే అక్షర యోధులు లని ఇలాంటి హృదయపూర్వక సేవా భావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి" అని అన్నారు.సహాయం చేసిన జర్నలిస్టులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్,నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి,రాకేష్, ఉబ్బని శ్రీహరి, శ్రీనివాస్, దేవేందర్, వెంకటేశ్వర్లు, ఏజాజ్ అలీ,అశోక్, గ్రామ పెద్దలు కంగాల నాగేశ్వరావు, గ్రామ పెద్దలు యువ నాయకుడు బానోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల పోరం వరంగల్ జిల్లా కమిటీ సభ్యుల ఎన్నిక...

**సంగెం,ఆగస్టు24(ప్రజాజ్యోతి):**

మండలానికి చెందిన ఆరుగురు సభ్యులను వరంగల్ జిల్లా ఉద్యమకారుల పోరం సభ్యులుగా నియమించినమని ఉద్యమకారుల పోరం వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్ తెలిపారు.సభ్యులుగా పెండ్లి మహిపాల్ రెడ్డి,గంధ్రకోట రవి,రాచమల్ల కొందాదరాములు,మహ్మద్ మైనొద్దీన్,బానోత్ దేవాసింగ్,యాదగిరి,ని ప్రకటించడం



జరిగింది.ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరవం తెలంగాణ పునర్నిర్మాణం కోసం పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల మండల అధ్యక్షుడు కొడగాని శంకర్ రావు,జిల్లా మండల ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

## గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**రాయపర్తి ఎస్సై రాజేందర్**

**రాయపర్తి, ఆగస్టు 24, ప్రజాజ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ వారి విజ్ఞప్తి. మండలంలోని గ్రామా ల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని ఎస్సై ముత్యం రాజేందర్ కోరారు.ఉత్సవ కమిటీ మండళ్లు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనిసూచించారు.గణేశ్ మండపాలకు కరెంట్ సరఫరా కోసం విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ,అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. ప్రశాంతంగానిర్వహించుకో వాలన్నారు.గణేశ్ ఉత్సవాల పేరిట శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు.వివిధ గ్రామాల గణేశ నిర్వహణ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు అన్ని అనుమతులు, జాగ్రత్తలు తీసుకోవాలని కోరనైనది.

## రైతులను తప్పుదోవ పట్టించేందుకు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాశం నరోత్తమ రెడ్డి**

**రాయపర్తి ఆగస్టు 24 ప్రజాజ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పి ఎ సి ఎస్ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 26 యూరియా బస్తాలను ఆదివారం స్వాధీనం చేసుకున్న మండల వ్యవసాయాధికారి వీరభద్రం మరియు ఏ ఈ ఓ కావ్య. గ్రామంలో ఉన్న రైతులందరికీ యూరియా పంపిణీ చేస్తామని టోకెన్ నెంబర్లు ఇచ్చి, ఉదయం 4 గంటల నుండి క్యూలో ఉన్న ప్రజలనుఏమార్చి ,యూరియాను పక్కదారి పట్టించిన గ్రామ బిఆర్ఎస్ నాయకులు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని బదనాం చేసే పనిగా ఉన్న ఇలాంటి వాళ్లను వారి ఇంటి దగ్గరికి వెళ్లి నిలదీసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య, సీనియర్ నాయకులు శీలా ఎల్లారెడ్డి, పారుపల్లి మధుసూదన్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడం శివాని చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం

**జేతురామ్ తండాలో హైజనిక్ వాటర్ క్యాన్ లు పంపిణీ**

**టి పి సి సి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి**

**రాయపర్తి ఆగస్టు 24 ప్రజాజ్యోతి**



నిరుపేదలకు సేవ చేయడం శివాని చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం అని టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపర్తి ఈమండలంలోని జేతరం తండాలో తండా మహిళలకు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు బిల్లా శివానీ రెడ్డి స్మారకార్థం హైజేనిక్ మినరల్ వాటర్ క్యాన్లను మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తన కూతురు శివాని రెడ్డి స్మారకార్థం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వికలాంగులకు, అనాథలకు, ఆర్తులకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అన్నారు. పేదలకు సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి ఉన్నది అని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకుస హాయపడుతున్నానని తెలిపారు. కుటుంబ సమస్యలతో బాధపడుతూ తమ పిల్లలను పై చదువులు చదివించలేని వారిని గుర్తించి వారికి పై చదువులు చదవడానికి అధిక సహాయం కూడా అందిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్,ఆకుల సురేందర్రావు, నయాం ,నరసింహామూర్తి, గుగులోత్ యాకోబు తండా మహిళలు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై బీజేపీ పోరుబాట



**తొర్రూరు, ఆగస్ట్ 24 (ప్రజాజ్యోతి)**
స్థానిక సమస్యలను లేవనెత్తుతూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 25,26తేదీల్లో పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పోరుబాట కు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఈ ఆందోళన, నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయడం కోసం ఆదివారం తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో,పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి ఏకరువు పెడుతూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారం కోసం బీజేపీ పోరాటం చేస్తున్నదని,దీనిలో భాగంగా ఈనెల 25 న నియోజకవర్గంలోని కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో, ఈనెల 26న తొర్రూరు, పాలకుర్తి,పెదవంగర,రాయపర్తి మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేసి సమస్యలు తహశీల్దార్ లకు వినతిపత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుంది అని,ఆయా మండలాల్లో ఈనెల కార్యక్రమాలకు మండలాల వారిగా, తొర్రూరులేగా రాం మోహన్ రెడ్డి, కొడకండ్ల :రంగు రాములు,రాయపర్తి : పల్లె కుమార్, పాలకుర్తి :భాగాల నవీన్ రెడ్డి, దేవరుప్పుల :దొంగరి మహేంధర్, పెదవంగర చింతా సృజన్ లను ఇంచార్జీ లు గా పాల్గొంటారని తెలిపారు.బీజేపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్,మండల పదాదికారులు నడిగడ్డ సందీప్,పప్పుశెట్టి సంతోష్,గట్ల భరత్,నూకల నవీన్,గంధం రాజు,నర్కుటి ఛలపతి రాజ్,సిహెచ్.విజయ్ కుమార్, శీలం శ్రీనాథ్,తాటి జగదీష్, కుమ్మరికుంట్ల శ్రీకాంత్, శివ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సామాజికవర్గ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, ఆగస్ట్ 24 (ప్రజా జ్యోతి)**
రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రెడ్డి గార్డెన్ లో సొసైటీ 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డిలు హాజరయ్యారు. 13 మంది వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు, 33 మంది పేదరెడ్డి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున మొత్తం రూ.66 వేలు ప్రోత్సాకంగా అందించారు. రైతులకు టార్పాలిన్లు అందజేశారు. ఆర్ ఎస్ పీ ఎస్ టీ అధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గం గొప్ప త్యాగ నిరతిగలదని, అనేక పోరాటాల్లో రెడ్డిలు ముందు వరసలో నిలిచి పోరాడారని గుర్తు చేశారు. వ్యవసాయ రంగం సుసంపన్నం కావడానికి రెడ్డిల శ్రమ దాగి ఉందని, సిరుల పంటలు పండిస్తున్న రెడ్డి సామాజిక వర్గ రైతుల కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని, నిధుల కొరత ఉన్నప్పటికీ అదిగమిస్తూ పాలనను విజయవంతంగా కొనసాగిస్తుందని గుర్తు చేశారు. సీఎం సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు.తొర్రూరులో రెడ్డిల కోసం ప్రత్యేక ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో 2012 నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో రైతులు,



వితంతువులు, పేద విద్యార్థులకు చేయూతనివ్వడం ప్రశంసనీయమన్నారు. రెడ్డి సామాజిక వర్గం సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో నిలవడం గర్వకారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డిలకు ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ చేస్తున్న కార్యక్రమాలకు చేయూత అందించాలని కోరారు. సామాజిక వర్గంలోని అవసరార్థులను ఆదుకోవాలని కోరారు.ఆర్ ఎస్ పి ఎస్ టి అధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూరెడ్డి సామాజిక వర్గ అభ్యున్నతికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. రెడ్డి కులస్థుల్లోని బీద వారికి చేయూతనందించేందుకు రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ కృషి చేస్తుందన్నారు. చేసుకోవాలన్నారు. సొసైటీ ఉన్నతమైన భావాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి వెన్నం రవీందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొండం నరసింహ రెడ్డి, వల్లపు రెడ్డి సుధీర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు తీగల ఉపేందర్ రెడ్డి, కొత్త చంద్రశేఖర్ రెడ్డి, సహాయ కోశాధికారులు రావుల అనిల్ రెడ్డి, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, సూరం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు..

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**సంగెం,ఆగస్టు24(ప్రజాజ్యోతి):**
మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పెండ్లి సురేష్,పెండ్లి రాకేష్ లు కాంగ్రెస్ పార్టీ వీడి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో



చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**కొత్తగూడ ఆగస్టు 24 ప్రజాజ్యోతి**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం వేలుబెల్లి గ్రామం లొ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లాడి రాజు తండ్రి అల్లాడి ఎల్లయ్య అనారోగ్యంతో స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అల్లాడి ఎల్లయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య,స్థానిక గ్రామ సర్పంచ్ (మాజీ) వజ్జ వెంకటలక్ష్మి సురేందర్,రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ తెలంగాణ చల్ల నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి %ఁ% ఎక్స్ ఎంపీపీ కొత్తగూడ బానోత్ విజయ రూప్సింగ్,కొత్తగూడ మాజీ జడ్పీటీసీ పులుసం పుష్పలత శ్రీనివాస్ మాజీ, ఎంపిటిసి బైరబోయిన సదానందం, కందుల సందీప్, కాంగ్రెస్ పార్టీ ఎన్ రోలర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శికాయితోజు ఉపేంద్ర చారి, చొప్పరి కుమార్, హంస వెంకట్నారాయణ,బొజ్జ జంపయ్య, రాజు వేలుబెల్లి గ్రామ కమిటీ నాయకులు నివాళులర్పించారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్

### స్టేజ తండా జీపిలో సీసీ రోడ్ పనులు ప్రారంభం



**మరిపెడ,ఆగస్టు24(ప్రజాజ్యోతి)**
గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్ అన్నారు.డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహకారంతో స్టేజి తండా గ్రామ పంచాయతీలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి మంజూరైన రూ.8 లక్షల సీసీ రోడ్ నిర్మాణ పనులను ఆధివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ గ్రామాల,తండాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తెల్ల రేషన్ కార్డులు,సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,రైతు బీమా,తదితర సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని,పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతపై కేంద్రంలో ఉన్న బీజేపీ తమ స్పష్టమైన వైఖరిని వినిపించినప్పటికీ,బిఆర్ఎస్ నాయకులు తమ పబ్బం గడుపు పోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సారధ్యంలోని డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అజయ్, పంచాయతీ కార్యదర్శి గూగులోత్ రామోజీ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

# కష్టపడి పని చేసిన కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేదు

**ఎర్రబెల్లి అనుచరులకే కాంగ్రెస్ పార్టీలో పెద్దపీట**

**ఝాన్సీ రెడ్డి నిర్వాకంతో నష్టపోతున్న కాంగ్రెస్ పార్టీ**

**నిజమైన కార్యకర్తలను పార్టీని కాపాడేందుకే నా ప్రయత్నం : పెద్ది కృష్ణమూర్తి గౌడ్**



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :** పదేళ్లు ప్రతిపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనీ తిరిగి అధికారం లోకి తీసుకురావడానికి అహర్నిశలు కష్టపడి, పాలకపక్షంతో పది సంవత్సరాలు పోరాడి, ఇబ్బందులు ఎదుర్కొని, ప్రతి ఇల్లు తిరిగి, పార్టీని పటిష్టపరిచి, పాలకుర్తి నియోజకవర్గం లో ప్రజలు మార్పు కోరుకుంటే ఆ మార్పు కోసం ప్రజలను చైతన్య పరచడం కోసం అహర్నిశలు కృషి చేసి, తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అహర్నిశలు కష్టపడిన నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పాలకుర్తి నియోజకవర్గం లో గుర్తింపు లేదని, పార్టీ ఇంచార్జ్, పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలు పార్టీ కార్యకర్తలను కనీసం పట్టించుకోవటం లేదని దేవరుప్పుల కాంగ్రెస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, ఎఫ్ఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అమరవీరుల చౌరస్తా వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఎర్రబెల్లి దయాకర్ రావు కోసం పనిచేసి, యశస్విని రెడ్డిని ఓడించాలని పనిచేసిన ఎర్రబెల్లి అనుచరులను కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చిన అనంతరం పార్టీలోనికి తీసుకొచ్చి వారికే ప్రాధాన్యమిస్తూ పదవులు కట్టబెడుతున్నారని, యశస్విని రెడ్డిని గెలిపించేందుకు అష్ట కష్టాలు పడ్డ కార్యకర్తలను గుర్తించడం లేదని, కనీసం పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఈ పరిణామంతో నైరాశ్యం లోకి వెళ్లిన పార్టీ కార్యకర్తలు, వేరే పార్టీలోకి వెళ్లాలనుకుంటున్న కార్యకర్తలకు, ఆత్మాభిమానంతో మనసు చంపుకొని ఇంట్లోనే ఉంటున్న కార్యకర్తలకు తాను అండగా ఉంటానని, పార్టీకి నష్టం కలవకుండా అలాంటి వారిని చేరదీసి పార్టీ పటిష్టత కోసం, భవిష్యత్తులో మళ్లీ కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచి అధికారంలోకి తేవటం కోసం తాను కృషి చేస్తున్నానని తెలిపారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన తాను అండగా ఉంటానని, వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారు పోటీ చేస్తే వారికి ఆర్థికంగా కూడా సహకరిస్తానని తెలిపారు. కార్యకర్త దెబ్బతింటే నాయకుడు దెబ్బతింటాడని, నాయకుడు దెబ్బతింటే అది పార్టీకి నష్టం జరుగుతుందని అలా జరగకూడదని తాను పార్టీ కోసం పనిచేస్తున్నానని తెలిపారు. గత ఎన్నికల సమయంలో సభలలో మైక్ లలో మాట్లాడటానికి పార్టీ నాయకులు వెనుకాడిన సందర్భంలో తాను, ధైర్యంగా ముందుకెళ్ళి మాట్లాడానని, తాను పార్టీని కార్యకర్తలను నమ్ముకుని ముందుకు సాగానని తెలిపారు. కొడకండ్లలో ఆదివారం తాను సమావేశం నిర్వహించడానికి ఒక ఫంక్షన్ హాల్ బుక్ చేసుకోగా దానిని అర్ధాంతరంగా రద్దు చేయించారని మండిపడ్డారు. సర్దార్ సర్వాయి పాపన్న నాయకత్వం చేసిన జాతి నుండి వచ్చానని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందర్నీ కలుపుకొని ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. పాలకుర్తి గడ్డ పోరాటాల గడ్డ అని ఇక్కడ చాకలి ఐలమ్మ, ఠాను నాయక్, షేక్ బందగి, కమ్యూనిస్టులు న్యాయం కోసం పోరాటాలు చేసిన గడ్డ అని ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ రక్షణ కోసం తాను అందరినీ కలుపుకొని ఉద్యమం కొనసాగిస్తానని తెలిపారు. పార్టీ గెలిచిన దగ్గర నుండి ఇప్పటివరకు కార్యకర్తల కోసం ఏ ఒక్క గ్రామంలో కూడా సమావేశం పెట్టలేదని, కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకోలేదని, ఇకనైనా ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలు తమ విధానాన్ని మార్చుకొని పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్న కార్యకర్తలను పట్టించుకుని పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి నసీర్ , మొండ్రాయి మాజీ ఉపసర్పంచ్ భూక్య రవీందర్ నాయక్, తిరుమల బిక్షం, మార్గం రవీందర్, అందె సోమయ్య, నూతనకంటి రాంబాబు, జాటోతు రామ్ నాయక్, జాటోతు వెంకన్న, గట్టు బుచ్చన్న, తాడూరి సోమన్న, కోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట్ లో పురవీధుల గుండా శ్రీకృష్ణుని పల్లకి ఊరేగింపు

**శోభాయాత్ర పల్లకి సేవ మహబూబాద్ శాఖ ఆధ్వర్యంలో**

**భగవద్గీత జ్ఞానం ప్రతి ఒక్కరికి అందించడమే ఊరు ఎరిగింపు ముఖ్య ఉద్దేశం**



**నర్సంపేట్/ప్రజాజ్యోతి**
త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాద్ కమిటీ అధ్యక్షులు కృష్ణవేణి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన నర్సంపేటలో లలిత గృహం వద్ద ప్రతిమ కొలువు చేసి నిత్య పూజలు జరిపి 8వ రోజు 24వ తేదీ ఊరేగింపు చేయడం జరిగింది. 8వ రోజు సోమవారం శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు ప్రతిమ ఉన్న కొలువు ప్రాంగణం నుండి నర్సంపేట్ పురవీధుల్లో తిరిగి లలిత గృహం వద్దకు పల్లకి సేవ చేసి ప్రతిమ కొలువు తీరే ప్రాంగణం వరకు శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం నర్సంపేట్ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోకల ఉచ్చారణ తో భక్తులు పరవశించి ఊరేగింపు కార్యక్రమంలో చాలా ఇష్టంగా పాల్గొని మా అదృష్టమని తెలియజేశారు గ్రామ ప్రజలు భక్తులు తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షము నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా శ్రీకృష్ణ పక్షంలో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించడం శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానమును ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు అమావాస్యలో చీకటికి పోతాడు అంటే జన్మలోకి వెళ్తాడు అని అర్థం అందుకే శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమినే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది జ్ఞాన అజ్ఞానములకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని జ్ఞానం నేర్చుకోవాలని ఈ సందర్భంగా మహబూబాద్ శాఖ అధ్యక్షులు కృష్ణవేణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాద్ కమిటీ అధ్యక్షులు కృష్ణవేణి, ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, లక్షట్ పేట్ కమిటీ అధ్యక్షులు రసభత్తుల రాజు, హుజురాబాద్ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, శ్రీదేవి, నక్షత్ర, నరేష్, శివనారాయ సింగ్,వెంకట్, కీర్తన్, సాకేత్,రాణి, రేవతి, కల్పన,అనూష, దివిజ,క్షేత్రజ్ఞ, మహేందర్ మహబూబాద్ కమిటీ, సభ్యులు రజిత, లలిత,సుష్మ, సంయుక్త, శ్రీలత, స్రవంతి, స్వరూప, సంతోష,రేఖ,శ్రీ సాయి వంశీ రామకృష్ణ, నయన్, వీరస్వామి, సుమన్, కళ్యాణి, సుమలత, పాపక్క, ఆదిత్య, దీపు, ధన్విక, కృష్ణ ప్రబోధ,భక్తులు, కాలనీవాసులు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటులో దాతల సహకారం మరులేనిది

**ఎస్ఐ ముత్యం రాజేందర్**



**రాయపర్తి, ఆగస్టు 24, ప్రజా జ్యోతి**
సీసీ కెమెరాల ఏర్పాటు కు మైలారం దాతల సహకారం మరువలేనిదని ఎస్ఐ ముత్యం రాజేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని మైలారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ, ప్రజల భద్రత,గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో గ్రామంలో దోపిడీ,దొంగతనాలు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కాపాలా ఉంటాయని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు తో నేరాలు తగ్గుతాయని, అసాంఘిక కార్యకలాపాలు నియంత్రించబడు తాయని అన్నారు. నేరస్తులను పట్టుకోవడం లో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ముఖ్యమైనవి అన్నారు. సీసీ కెమెరాల పరిరక్షణకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి వాటి బాధ్యతను గ్రామస్థులకు అప్పజెపడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు 2 లక్షల రూపాయలు అందించగా వారిని ఎస్ఐ రాజేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సంపత్,అనిల్,నరేష్,గ్రామస్తులు లేతకుల యాదవ రెడ్డి,దేవేందర్, యాదగిరి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

**- ఎమ్మార్పీఎస్ నాయకులు వావిలాల స్వామి మాదిగ**

వెంకటాపురం,ఆగస్టు 24 (ప్రజాజ్యోతి) :



వృద్ధులు,వికలాంగులు,చేయూత పెన్షన్ దారుల హక్కుల కోసం సెప్టెంబర్ 9న రాష్ట్ర రాజధానిలోని ఫేరేడ్ గ్రౌండ్ లో జరిగే మహా గర్జన యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఆదివారం వెంగళరావు పేట గ్రామంలో వేల్పల వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో వాజేడు,వెంకటాపురం మండలాల ఇంచార్జ్ వావిలాల స్వామి మాదిగ అధ్యక్షతన గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా ఇన్చార్జ్ చాతాల రమేష్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ వికలాంగులకు 6వేలు,వృద్ధులు, వితంతువులు,చేయూత పెన్షన్ దారులకు 4వేలు,రక్తహీనత వ్యాధిగ్రస్తులకు 15వేల రూపాయలు ప్రతినెల 1వ తేదీనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో భారీ ఎత్తున నిర్వహించే సభకు పీడిత ప్రజల మానవీయ ఉద్యమాలను బలపరిచే ప్రజాస్వామిక వాదులు, ఎంఆర్పిఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ,యాసం మానేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. వృద్ధులు,వికలాంగులు,వితంతువుల నూతన కమిటీలను ఎన్నుకున్నారు.

# రైతు సోదరులు యూరియా కోసం ఆందోళన పడవద్దు

## మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల

**కొత్తగూడ ఆగస్టు 24 ప్రజాజ్యోతి**
మహబూబాబాద్ జిల్లాలో ఈ వానాకాలం, పంట కాలానికి ఏప్రిల్ నుంచి ఆగస్టు ఈరోజు నాటికి జిల్లాలో మూడు లక్షల 60 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయడం జరిగిందని,ఈ పంటలకు కావలసిన యూరియా కు సంబంధించి ఇప్పటివరకు సుమారు 22 వేల మెట్రిక్ టన్నులు జిల్లాకు రావడం జరిగిందని,ముఖ్యమైన పంటల్లో పత్తి, వరి, మొక్కజొన్న ప్రధాన పంటలుగా ఉన్నాయి.ఈ పంటలకు రైతు సోదరులు ఎక్కువగా యూరియా వినియోగిస్తున్నారు, మన జిల్లాలో ఈరోజు సుమారు 15 సెంటర్లలో 88 టన్నులు యూరియా విక్రయం జరిగింది. జిల్లాలో ఇఫ్కో కంపెనీకి సంబంధించిన 200 మెటెక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. అలాగే రేపు మరొక 200 టన్నుల ఆర్సీఎఫ్ కంపెనీ యూరియా అందుబాటులో ఉంటుం దని, దయచేసి ఏ రైతు సోదరులు కూడా యూరియా లభించ దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు , మీకు (రైతు లు) కావాల్సిన మేరకే యూరియా కొనుగోలు చేసి పంటలకు అందించాల్సిందిగా కోరనైనది. అలాగే మీ మండల వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మీ మండలానికి వచ్చే యూరియా వివరాలను మీకు తెలియప రుస్తారు. రైతులు ఎవరూ కూడా మండలాలకు వచ్చి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, ఈరోజు కొత్తగూడా మండలం లో 30 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకం జరిగిందని,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, రాష్ట్రస్థాయి సీనియర్ అధికారుల సూచనలు ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారిని నియమించి ప్రత్యేకంగా యూరియా పంపిణీ పై పారదర్శకంగా రైతులకు అందజే యుటకు ఈ అధికారులు రెండు గంటలకు ఒకసారి నివేదిక సమర్పించడం జరుగుతుందని, జిల్లాస్థాయిలో మానిటరింగ్ చేస్తూ వచ్చిన యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈరోజు కూడా అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు అని, జిల్లా వ్యవ సాయ అధికారిని విజయనిర్మల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలి

## కొత్తగూడ, గంగారం మండలాల విద్యుత్ అధికారు డి.సురేష్



**కొత్తగూడ ఆగస్టు 24ప్రజాజ్యోతి**
కొత్తగూడ మరియు గంగారం మండలాల విద్యుత్ అధికారి డి.సురేష్ గారు కొత్తగూడ మండలంలోని మైలారం తండాలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మరియు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ కి సమాచారం అందించాలని కోరారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు..విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయో గించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్ అన్మాన్డ్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు నిరుపేద కుటుంబాలకు చేయూత

**వరంగల్ సిటీ, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**
ఎటువంటి ఆధారం లేక ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో బాధపడుతూ దాతల సహకారంతో బతుకుతున్న నగరంలోని కాకతీయ టాకీస్ సమీపంలో లోని రేకులపెల్లి వాడ కు చెందిన వృద్ధ దంపతులు అయిన కొప్పుల సారయ్య కుటుంబానికి మరియు రామన్నపేటకు చెందిన వృద్ధురాలు అడ్డురి కొమురమ్మ కుటుంబానికి ఆదివారం సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించారు. ఇది సమితి యొక్క 101 సేవా కార్యక్రమాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థా



పకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, కొండపర్తి శ్రీకాంత్, బెలిదే రాజేశ్వర్, నగునూరి సంతోష్, మేరుగు కరుణాకర్, పందికొండ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎదుగుదలను ఎవరు అడ్డుకోలేరు

## వన్నం రామారావు



**బయ్యారం,,ఆగస్టు 24. ప్రజాజ్యోతి**
దేశవ్యాప్తంగా బిజెపికి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ ఓట్ల చోరీ పేరుతో వితండవాదం చేస్తుందని బయ్యారం మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వన్నం రామారావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సారద్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు



**రఘునాథపల్లి, ఆగస్టు 24( ప్రజాజ్యోతి)**
సిపిఐ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు,సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి అన్నారు.ఆదివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం అధ్యక్షతన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల ఏర్పాటు చేసిన సంతాప సభలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పాల్గొని సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సిపిఐ జాతీయ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసి ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అని అయన కొనియాడారు.అయన మరణం తో దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సభ్యులు మడికంటి సోమన్న,దామెర అబ్బయ్య, సాదం అశోక్,పసుల దానియేలు, గొంగళ్ల వెంకటయ్య,నాల్కపల్లి దయాకర్,గుండే సుధాకర్, వేల్పుల ప్రవీణ్,భాషపాక ఏలియా,కందుకూరి శోభన్ బాబు,భాషపాక లత పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రులు జరుపుకోవాలి

## - మట్టేవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు




**వరంగల్ సిటీ, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**
రాబోయే గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలోని మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని వర్గాల పెద్దలతో ఆదివారం సీఐ కరుణాకర్ రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత సామరస్యాన్ని పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధ నలను నిర్వహించడంలో సమాజ నాయకులు సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులను వరంగల్ అంతటా జరుపుకొనుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అన్ని వర్గాల పెద్దలు గణపతి నవరాత్రుల ఉత్సవాలను సంతోషంగా జరుపుకొనుటకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఉమ్మడి రేగొండ మండలంలో ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతాబ్ జయంతి ఉత్సవాలు

**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 24**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతాబ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఉమ్మడి రేగొండ మండలంలోని రావులపల్లి, నిజాంపల్లి గ్రామలలో ఆదివారము జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు,పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భాజపా జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు.ప్రతి ఒక్కరు కూడా బాబాను ఆదర్శంగా తీసుకొని సమాజం కోసం ఏదో రూపంలో సేవాభావం సేవా కార్యక్రమాలు చేయాలన్నారు.రాష్ట్ర సమన్వయకర్త భాస్కర్ చేతుల మీదుగా గ్రామ పంచాయతీ సిబ్బందికి జ్ఞాపికలు,విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త భాస్కర్,జిల్లా సమన్వయకర్త ఉమామహేశ్వర్,భాజపా నేత వెన్నంపల్లి పాపయ్య,మండల నాయకులు రాజిరెడ్డి,ఓదెలు, సంజీవరెడ్డి,రాజు,అధిక సంఖ్యలో భక్తులు,మహిళలు పిల్లలు పాల్గొన్నారు.



# అస్వస్థకు గురైన అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులను పరామర్శించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, ఆగస్టు 24.**
రెండు రోజుల క్రితం విషతుల్యమైన మంచినీళ్లను తాగి అస్వస్థకు గురైన 12 మంది విద్యార్థులను ఈరోజు జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు ఆస్పత్రిలో పరామర్శించడం జరిగింది.. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో రెండు రోజుల క్రితం విద్యార్థులు తాగే మంచినీళ్లలో విష ద్రావణాన్ని కలిపినట్టు విద్యార్థుల ద్వారా ప్రాథమిక విచారణలో తేలిందని, ఇలాంటి చెడు సంఘటనలు జరగడం చాలా బాధాకరమని, హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు పాఠశాలల్లో బాధ్యతగా ఉంటూ, వాతావరణ పరిస్థితులలో మార్పులకు అనుగుణంగా జాగ్రత్తలు పాటిస్తూ, విద్యార్థుల శ్రేయస్సు కొరకు పాటుపడాలి అని ఎమ్మెల్సీ సూచించారు. యు ఆర్ ఎస్ లో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడిన బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. 100 పడకల ఆసుపత్రిలో విద్యార్థులను పరిశీలించిన అనంతరం, హాస్పిటల్ సూపరిండెంట్ తో ఫోన్ లో మాట్లాడుతూ... ఆసుపత్రి ఆవరణం శుభ్రంగా లేదని డ్యూటీ డాక్టర్లు ,సూపర్నెంట్ అందుబాటులో లేరని , విద్యార్థుల కు మెరుగైన చికిత్స అందించేందుకు డ్యూటీ డాక్టర్లను అందుబాటులో ఉంచుతూ,అస్వస్థకు గరిగైన విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన పరీక్షల కొరకు ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేవని ప్రైవేటు ల్యాబ్లకు వెళ్లి టెస్టులు చేపించుకోవాలని విద్యార్థులకు పంపడం మంచిది కాదని, తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల ల్యాబ్ సౌకర్యాలను మెరుగుపరచాలని సూపరిండెంట్ ను ఆదేశించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ తో మాట్లాడి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఆరోగ్యం మెరుగు పడేంత వరకు వారిని పర్యవేక్షిస్తూ అన్ని అవసరాలను దగ్గరుండి చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వెంట పి అర్టీ యు టి ఎస్ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగూరి సుబాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందల రవీందర్ రెడ్డి ,కుసుమ కృష్ణమోహన్,భూపాలపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండపర్తి హరిప్రసాద్ ,తౌటం స్వామి, బాధ్యులు రాజిరెడ్డి ,రమేష్ ,అజ్మీర రవీందర్, జలంధర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గోరీలో రైతులకు యాంత్రికరణ పరికరాల కేటాయింపు

### మండల వ్యవసాయ అధికారి జి సారయ్య

**ప్రజా జ్యోతి ప్రతినిధి కొత్తపల్లి గోరి ఆగస్టు 24**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలంలో వ్యవసాయాన్ని ఆధునికత వైపు తీసుకెళ్లే క్రమంలో ఈ ఆర్థిక సంవత్సరం (2025 26) లో వ్యవసాయ యాంత్రికరణ ఉప మిషన్ పథకం కింద వివిధ రకాల వ్యవసాయ పరికరాలు కేటాయించబడ్డాయి. మండల వ్యవసాయ అధికారి జి.సారయ్య తెలిపిన వివరాల ప్రకారం బ్యాటరీస్ స్ప్రేయర్లు/కాలినడక స్ప్రేయర్లు 42, విద్యుత్ స్ప్రేయర్లు 14, రోటవేటర్లు 3, విత్తన, ఎరువులు వేసే యంత్రం 1, గడ్డి కోయు యంత్రం 1, పవర్ టిల్లర్ 1, పవర్ విడర్ 1,గడ్డి బేళ్ళు కట్టే యంత్రం 1 కేటాయించినట్లు తెలిపారు. ఈ పథకంలో చిన్నా సన్నకారు రైతులు (5 ఎకరాల భూమి కలిగిన వారు) 50 శాతం సబ్సిడీ పొందుతారని, పెద్ద కారు రైతులు 40 శాతం సబ్సిడీ పొందుతారని ఆయన వివరించారు. ఇప్పటివరకు లబ్ధి పొందని వారికి తొలి ప్రాధాన్యమిస్తామని స్పష్టం చేశారు. ట్రాక్టర్ పరికరాల కోసం తప్పనిసరిగా రైతు పేరున ట్రాక్టర్ ధృవీకరణ పత్రాలు ఉండాలని సూచించారు. రైతులు దరఖాస్తు తో పాటు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు జిరాక్సులు జత చేసి సెప్టెంబర్ 6 లోగా తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని రైతు వేదికలో సంప్రదించి సమర్పించాల్సి ఉందని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనంతరం సంబంధిత పరికర సరఫరా సంస్థ పేరున డిమాండ్ డ్రాప్ టు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# రైతులంటే అంత చులకనా?

### ప్రభుత్వం అన్నదాతకు ఎరువులు అందించాలి

### టీఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్

**ఎల్కతుర్తి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**
బజారుకు వచ్చే వాళ్లు అందరూ పొలంలో ఉండే వాళ్లు కాదని, రైతుల పట్ల చులకనగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడటం సబబు కాదని ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) హనుమకొండ, కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగె భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..రైతుల కోసం పని చేసే ప్రభుత్వం తమదని గొప్పలు చెప్పి.. ఇప్పుడు రైతుల పట్ల కాంగ్రెస్ సర్కారు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని వెల్లడించారు. యూరియా కోసం రైతులు క్షేత్రస్థాయిలో పడుతున్న అరిగోసలు చూసి కూడా..



సంబంధిత శాఖ మంత్రి బాధ్యతారహితంగా మాట్లాడారని తెలిపారు. రైతుల విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని, రైతుల పక్షాన తెలంగాణ రైతు రక్షణ సమితి పోరాడుతుందని స్పష్టం చేశారు. అన్నదాతకు అందించాల్సిన ఎరువులపైన మంత్రులు, ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. రైతులను చులకనగా మాట్లాడి.. విమర్శిస్తే... ప్రభుత్వంపైన ,పార్టీపైన రైతుల విశ్వాసం తగ్గుతున్నదని రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదనే సంగతి గుర్తెరగాలని హెచ్చరించారు.

# రేగొండ మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేసిన ఎస్ఐ తిలక్ నాథ్ రెడ్డి



**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 24**
జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండల కేంద్రంలో పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై వ్యవసాయ మార్కెట్ చెక్పోస్ట్ దగ్గర రేగొండ రెండవ ఎస్సై తిలక్ నాథ్ రెడ్డి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వాహనదారులకు పలు సూచనలు చేశారు, వాహనదారులు ఎట్టి పరిస్థితులలో మద్యం సేవించి వాహనాలు నడప రాదని,టువీలర్ నడిపే వాహనదారులు హెల్మెట్,కారు నడిపే వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ఆర్సి పేపర్లు,ఇన్సూరెన్స్ పేపర్లు వారి వెంట ఉంచుకోవాలన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము,డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారి వాహనాలను జప్తు చేస్తామని,మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు. వాహనదారులు నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

# పుష్కర మహోత్సవాలను విజయవంతం చేయాలి

### సినీ నటుడు ఇంజపెల్లి శ్రీనివాస్



గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 24 తెలంగాణ మూవీ టివి డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అసోసియేషన్. స్థాపించి 12సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు సోమవారం నుండి ప్రారంభం కానున్న పుష్కర మహోత్సవాలను విజయవంతం చేయాలని సినీనటుడు ఇంజపెల్లి శ్రీనివాస్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పుష్కర మహోత్సవం ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనియన్ సభ్యులు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నటీ నటులు అధిక సంఖ్యలో హాజరై పుష్కర మహోత్సవమ్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గ్రామ గ్రామాన గులాబీ జెండాను ఎగరవేయాలి

### చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి

**పరకాల, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి)**



పరకాల మండలంలోని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారి ఆదేశానుసారం వెంకటాపురం, హైబోతోపల్లె, లక్ష్మీపురం గ్రామాలలో బిఆర్ఎస్ కార్యకర్తల పరకాల మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాలు ఉద్దేశించి పరకాల మండల పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఒక సైనికుడి పనిచేయాలని అన్నారు. గ్రామలలో ఇంటీ ఇంటీకి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మరియు రైతులకు యూరియా బస్తాలు సరిపడా అందించకపోవడం, వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరంగా చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి, గుర్జపెల్లి ప్రకాష్ రావు, మాజీ జడ్పీటీసీ చిలువేరు మొగిలి, గుండె బోయిని నాగయ్య, గంట సమిరెడ్డి, ఆముదాలపెల్లి ఆశోక్, కోరే రమేష్, శతరాసి సనత్ కుమార్, పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి) బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయపు పూర్వప్రశాసకురాలు, ఆధ్యాత్మిక మార్గదర్శకురాలు ప్రకాశ్ మనీ దాదీజీ 18వ పుణ్యస్మృతి దినోత్సవం సందర్భంగా, శివనగర్ విశ్వశాంతి భవన్ ప్రాంగణంలో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, స్థానిక కార్పొరేటర్ కుమారస్వామి, రోటరీ క్లబ్ అధ్యక్షులు గణేష్, కార్యదర్శి పొన్న హరినాథ్ ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికేట్లు అందజేసి, వారి సేవాభావాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రక్తదానం మహాదానం దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రెండు రోజులలో సుమారు లక్ష యూనిట్ల రక్తం సేకరణ జరుగుతుండగా, నేటి వరకు 60 వేల యూనిట్లు సేకరించబడ్డాయి. సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతో ఇలాంటి శిబిరాలు నిర్వహించగలిగితే, రాష్ట్రంలో తలసేమియా బాధితులు, అత్యవసర రక్తం అవసరమైన రోగులు ఎంతో ప్రయోజనం పొందుతారు. మానవతా విలువలకు ప్రతీకగా రక్తదానం కొనసాగాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి ఫౌండేషన్ వరంగల్ సబ్‌జోన్ ఇన్‌చార్జ్ సవిత, విమల, శ్రీదేవి, సుధాకర్, కల్పన, వైష్ణవి, రాణి, సరిత, కల్వ నాగరాజు, శశిధర్, శంకర్లింగంతో పాటు అనేక మంది బ్రహ్మకుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లక్కపేటలో ఉచిత మెగా వైద్యశిబిరం

## ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి






పరకాల, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి): వైద్య వృత్తిలో ఉన్నవారు తమ గ్రామాలను దత్తత తీసుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల మండలం మల్లక్కపేటలో ఐఎంఏ సౌజన్యంతో దొమ్మటి ప్రసన్నకుమార్ రాజేశ్వరి దంపతులు సొంత గ్రామానికి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పరచడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యేతో కలిసి దొమ్మటి సాంబయ్య కుటుంబ సభ్యులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం దొమ్మటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా వైద్యం అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశాలుగా మారాయన్నారు. మేధావులైన విద్యావంతులు, వైద్యులు తమ గ్రామాలను దత్తత తీసుకొని సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. తమ సొంత గ్రామానికి వైద్య సేవలు అందించాలని సంకల్పంతో దొమ్మటి ప్రసన్న కుమార్ రాజేశ్వరి దంపతులు తమ వైద్య స్నేహితులతో కలిసి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పరచడం అభినందనీయమన్నారు. వారు మల్లక్కపేట గ్రామానికి మరిన్ని సేవలందించాలని సూచించారు. అనంతరం జరిగిన మెడికల్ క్యాంపులో వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సాగిన ఈ వైద్య శిబిరంలో మధుమేహం,బిపి ,కంటి పరీక్షలు,గుండె పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమున్న వారికి గుండె పరీక్షలకు ఈసీజీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరికి అవసరం మేరకు ఉచితంగా మందులను అందించారు. ఈ శిబిరాన్ని ఐఎంఏ వరంగల్ అధ్యక్షులు డాక్టర్ కే నాగార్జున, ప్రధాన కార్యదర్శి అజిత్ మహమ్మద్, ఉపాధ్యక్షులు, డాక్టర్ వి నరేష్ కుమార్, యూరాలజిస్ట్ డాక్టర్ గీతాంజలి నరేష్, ఆర్థోపెడిషియన్ డాక్టర్ జి విజయ్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సీతారామరాజు, కార్డియాలజిస్టు శ్రావణ్ కుమార్, పల్లె దావకాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ మాధవి, ఆశ వర్కర్, ఏఎన్ఎంలు, జీఎన్ఎంలు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పాడి కల్పన ప్రతాప్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బొజ్జం రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్,పరకాల సిఐ క్రాంతి కుమార్,ఎస్ఐ రమేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## శీలం రాజేశ్వరిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి, ఆగస్టు-24(ప్రజాజ్యోతి): వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హసన్ పర్తి 66వ డివిజన్ కు చెందిన శీలం రాజేశ్వరిని పరామర్శించారు. అనారోగ్యంతో హన్మకొండలోని రెనోవా భాను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను ఆదివారం ఎమ్మెల్యే నాగరాజు కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలి

**-సంఘం అధ్యక్షుడు ఆకారపు హరీష్**




హసన్ పర్తి, ఆగస్టు-24(ప్రజాజ్యోతి): వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్%-%2025 విజయవంతంగా ముగిసింది. ఆగస్టు 23, 24 తేదీల్లో కిట్స్ వరంగల్ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలను జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ముఖ్యోద్దేశమని సంఘం అధ్యక్షుడు ఆకారపు హరీష్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రేట్ స్పోర్ట్స్ వనరుల నిపుణుడు రమేశ్ మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ ఆడాలంటే క్రీడాస్ఫూర్తితో పాటు దృశ్య నైపుణ్యాలు తప్పనిసరన్నారు. గెలుపు%-%ఓటములు సహజమని, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం పెరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించామని, విజేతలకు బహుమతులు అందజేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా కిట్స్ పరిపాలనాధికారి ప్రొఫెసర్ పింగిళి రమేశ్‌రెడ్డి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఎం. మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ జై సింగ్ అజ్మీరా, కె. సునీల్‌కుమార్, సభ్యులు రవికుమార్, కె. వెంకటస్వామి, మహేష్, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, పి.ఆర్.ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి పాల్గొన్నారు.

## మట్టితో చేసిన ప్రతిమలను పూజిద్దాం..

**డాక్టర్ రతన్ సింగ్ ఠాకుర్**




హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24, (ప్రజాజ్యోతి) ఏవి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "మట్టి ప్రతిమలను పూజిద్దాం. పర్యావరణహిత ప్రేమికులనవుదాం" అనే పర్యావరణ పరిరక్షణ ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వినాయకుడు అంటేనే ప్రకృతి కావున మట్టి వినాయకుల, రసాయన రహిత రంగులను వాడి తద్వారా జల కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏవీవి కళాశాల ఎన్ఎస్-ఎస్ గత 20 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ప్రజలలో మార్పు వస్తుందని మట్టి వినాయకుల తయారీ చాలా పెరుగుతుందని ఇది ప్రస్తుతం 25% ఉన్నదని రానున్న రోజుల్లో 40% కావాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారుచేసి ర్యాలీ నిర్వహించడం జరిగినది. దీని ముఖ్య ఉద్దేశం" పిఓపి వద్దు మట్టి వినాయకులే ముద్దు "నినాదంతో పిఓపి మరియు భూమిలో కాలువని వ్యర్థాన్ని రసాయన రంగులను చెరువులు సరస్సులలో కలువకుండా చూద్దాం మట్టి వినాయకుల వల్ల కలుగు లాభాలను ప్రజలకు తెలియజేస్తూ గణేష్ పూజలో వాడే ఇరవై ఒక్క రకాల పత్రిలు వాటి ఔషధ గుణములతో సర్వ రోగాలు పోతాయని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం అనంతరం శ్రీనివాసరావు తయారుచేసిన ఔషధ మొక్కల విలువలకు సంబంధించిన గోడిపత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రిటైర్ అధ్యాపకుడు సర్వేశం, సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రబ్బాని, దేవి శ్రీప్రసాద్, సాకేత్, చిరంజీవి, దస్తగిరి, క్రాంతి ,భరత్ ,శివశంకర్ నమ్రత , చందన ,ప్రవళిక, మన్విత, సుహాన, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ డివిజన్ లో పర్యటించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 24, (ప్రజా జ్యోతి)**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఎర్రగడ్డ డివిజన్ లోని వివిధ కాలనీలను డివిజన్ నాయకులతో కలిసి ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జిలైన తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, తాహెర్ బిన్ హమ్దాన్ పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎర్రగడ్డ, ప్రేమ్ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, బి. శంకర్ లాల్ నగర్, కళ్యాణ్ నగర్ వెంచర్%-%3 తదితర ప్రాంతాలను, ప్రతి వార్డును పరిశీలించి ప్రజలతో వారి సమస్యల గురించి ప్రత్యక్షంగా తెలుసుకొని, గుర్తించిన సమస్యలను వెంటనే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి తక్షణ చర్యలు తీసుకునేలా చేశారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రముఖ నాయకులతో సమావేశమై, డివిజన్ అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు మరియు ప్రజల ప్రధాన సమస్యలపై చర్చించారు

## అనుమతులు లేకుండా మొరం తలిస్తున్న టిప్పర్లు సీజ్

**దామెర, ఆగస్టు 24 (ప్రజాజ్యోతి):**



అనుమతులు లేకుండా మొరం తలిస్తున్న టిప్పర్లను దామెర పోలీసులు సీజ్ చేశారు. ఆదివారం ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా నడికుడ మండలం కంఠాత్మకూర్ గ్రామం నుంచి ధర్మారం గ్రామం కు రెండు టిప్పర్ల లో మొరం తరలిస్తుండగా పోలీసులు గుర్తించి పట్టుకొని కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని దామెర ఎస్సై కొంక అశోక్ ఈ మేరకు హెచ్చరించారు.

## చెరువులకు జలసిరి

### జిల్లాలో మొత్తం చెరువులు...1,072

**జగిత్యాల, ఆగస్టు 24:** జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వరద నీటితో చెరువులు, కుంటలు మత్తడి దూకుతున్నాయి. వందల సంఖ్యలో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ అధిక వర్షపాతం నమోదై వరద పోటెత్తడంతో చెరువులు, కుంటలు, ఇతరత్రా జలాశయాలు పూర్తిస్థాయిలో నిండి మత్తడి మీద నుంచి పారుతున్నాయి. జిల్లాకు వరప్రదాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటు వరద కాలువ, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, రోళ్లవాగు ప్రాజెక్టు, బొమ్మెన ప్రాజెక్టు, రాళ్లవాగు ప్రాజెక్టు, సుమారు 35 ఎత్తిపోతల పథకాలు, పలు రిజర్వాయర్లలో, చిన్నాచితక ప్రాజెక్టుల్లో జలకళ ఉట్టిపడుతోంది. దీంతో జిల్లాలోని ఆయకట్టు రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 1,072 చెరువులు, కుంటలున్నాయి. వీటి కింద సుమారు 60,000 ఎకరాల ఆయకట్టు ఉంది.

# ఆదర్శ ఉపాధ్యాయుడు ప్రకాష్ రావు

### ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**పరకాల, ఆగస్టు 24, (ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న చెల్లిపల్లి ప్రకాష్ రావు పదవి విరమణ కార్యక్రమం పరకాల పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగిలీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయ పదవిలో పనిచేసిన చెల్లి పల్లి ప్రకాష్ రావు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. అనంతరం బోకే శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమ కొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగురి సుబాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుసున్నపు కిరణ్ కుమార్, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా రాష్ట్ర మండల ప్రధాన బాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుయ్.. గుయ్..

- వరంగల్ నగరంలో దోమల స్వైర విహారం
- విషజ్వరాల పాలవుతున్న ప్రజలు - రాత్రిళ్లు లోతట్టు ప్రాంతాల ప్రజల జాగారం
- నిర్లక్ష్యంలో మునిసిపల్ మలేరియా విభాగం - నామమాత్రంగా నాసిరకం మందు ఫాగింగ్

**వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 24 :**
వరంగల్ నగరంలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీలు, ఖాళీ ప్లాట్లు, చెరువులు, కుంటలలో నీరు నిలిచి ఉండడం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొన్ని కాలనీలతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలు రాత్రి సమయంలో జాగారం చేయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. వర్షాకాలంలో డెంగీ, మలేరియా, విషజ్వరాలు పెరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే హెచ్చరించినా ఇక్కడి సిబ్బంది పట్టించుకోకపోవడంతో దోమల బెడద అధికమవున్నట్టు తెలుస్తోంది.

**ఇంటింటికీ జ్వర పీడితులు**
మునిసిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలు వరంగల్ ట్రైసిటీసతోపాటు విలీన గ్రామాల్లో ప్రతీ ఇంటి నిండా జ్వరపీడితులే కనిపిస్తున్నారు. గత యేడాది ట్రైసిటీలో 128 డెంగీ, 24 మలేరియా కేసులు నమోదు కాగా, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటికే నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు ప్రజలు క్యూ కడుతున్నారు. ఇప్పటికే 55 డెంగీ కేసులు నమోదైనట్టు తెలిసింది. ఇంట్లో ఒక్కరికి జ్వరం సోకిందంటే అందరికీ సోకుతోంది. కొన్ని ఇళ్లలో డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, జలుబు, దగ్గుతోపాటు చివరికి ప్లేట్‌లైట్స్ తగ్గిపోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మలేరియా సిబ్బంది బాధ్యతారాహిత్యంతో ఇదంతా జరుగుతోందని ప్రజలు భావిస్తున్నారు.ప్రస్తుతం 14 లక్షల పైచిలుకు జనాభా కలిగిన వరంగల్ నగరంలో ప్రజలకు సరిపడా సిబ్బంది లేకపోవడం.. ఉన్న సిబ్బందిలో కూడా చాలామంది విధులకు డుమ్మా కొట్టడం వల్ల దోమలను నియంత్రించేందుకు చేయాల్సిన ఫాగింగ్, స్ప్రే, ఆయిల్ బాల్స్ పనులు కుంటుపడుతున్నాయి. ఇటీవల ప్రతీ డివిజన్‌లో ఫాగింగ్ చేసే హ్యాండ్ మిషన్‌లను రికవరీ చేసుకుని నగరం మొత్తం నాలుగు ఆటోలతో ఫాగింగ్ చేయడంతో దోమలు విజృంభిస్తున్నట్టు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతీ నెల డీజిల్, పెట్రోల్‌తో పాటు దోమలు వృద్ధి చెందకుండా వాడే బెటెక్స్ టెమోపాస్, మలాథిన్ స్ప్రే చేయకుండా, ఆయిల్ బాల్స్, గంబూషియా చేపలు వేయకుండానే బిల్లులు కాజేస్తూ బల్దియా ఆదాయానికి గండికొడుతున్నట్టు తెలుస్తోంది.

**సిబ్బంది ఫుల్.. పనులు నిల్..**
గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్‌లకు డివిజన్‌కు ఒకటి చొప్పున బల్దియా నిధుల నుంచి రూ.50లక్షలు వెచ్చించి చిన్న ఫాగింగ్ మిషన్లు, రూ.30లక్షలతో 4 ఫాగింగ్ ఆటోలు కొనుగోలు చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం నగరంలో దోమలు, క్రిమికీటకాలను నియంత్రించేందుకు 60 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, 90 మంది కాంట్రాక్టు సిబ్బంది, 25 మంది ప్రభుత్వ సిబ్బంది మలేరియా విభాగంలో పనిచేస్తున్నారు. వీరితో పని చేయించేందుకు ప్రధాన భూమికను పోషించే బయాలజిస్ట్ లేకపోవడంలో సీఎంహెచ్‌వో రాజారెడ్డి అదనపు బా?ధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. కాగా, ఇద్దరు హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, 8మంది హెల్త్ అసిస్టెంట్లు, ఇ ద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు పని చేస్తున్నారు. అయితే గతంలో చిన్న ఫాగింగ్ మిషన్‌లకు రోజుకు 5 లీటర్లు డీజిల్, ఒక లీటర్లు పెట్రోల్ ఇచ్చి ఇద్దరు సిబ్బందిని కేటాయించేవారు. కానీ ప్రస్తు తం 4 పెద్ద ఫాగింగ్ ఆటోలను కొనుగోలు చేసి ఒక్కో ఆటోకు 8 డివిజన్‌లలో ఫాగింగ్ చేసేందుకు పురమాయించారు. ఒక్క ఫాగింగ్ ఆటోకు 75 లీటర్ల డీజిల్‌తో పాటు 10 లీటర్ల పెట్రోల్ ఫిల్లింగ్ చేసే పంపిస్తుండగా ఆటోలు ఒక్కడ ఫాగింగ్ చేస్తున్నాయో అధికారులకు తప్ప ప్రజలకు కనిపించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇంకా 66 డివిజన్‌లలో సిబ్బంది బావులలో (ప్యారా రత్నం) మందు, డ్రైనేజీలలో దోమల స్ప్రే, నీటి గుంతలు, చిన్న పాటి కుంటలలో ఆయిల్ బాల్స్ వేయాలి. ఇంకా దోమల నివారణకు వినియోగించే మలాథిన్, బెటెక్స్, ఆయిల్‌బాల్స్ నాసిరకం మందులను తెచ్చి అక్కడక్కడా పిచికారి చేసినా ప్రయోజనం లేకుండా పోతోందని ప్రజలు వాదిస్తున్నారు. మలేరియా విభాగంలో పని చేసే ఔట్‌సోర్సింగ్, ప్రైవేటు, కాంట్రాక్ట్ (అవసర నిమిత్తం) నియమించబడిన కొందరు సిబ్బంది సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులుగా విధులకు డుమ్మా కొట్టి అధికారులను సైతం బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్టు తెలిసింది. ఇంకా కొందరు వైట్‌కాలర్ నాయకులు విధుల్లో చేరినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క రోజు కూడా ఫాగింగ్ చేయకుండా ఉన్నారు. ప్రధానంగా లష్కర్‌సింగారం, ఆరెపల్లి, కొత్తపేట, మామునూరు, సింగారం గ్రామాలకు చెందిన వారు అధికారులకు దగ్గరగా ఉండి పని చేయకున్నా నెలకు ఠంఛన్‌గా వచ్చే జీతాన్ని నొక్కేస్తున్నారు. కొందరు సిబ్బంది అధికారులు, ప్రజాప్రతినిధుల పేరు చెప్పి మరీ విధులకు రావడం లేదని అధికారులే వెల్లడించారు. ఇటీవల మలేరియా సిబ్బందికి జీతాలు పెంచినా విధులకు సక్రమంగా రావడం లేదని తోటి సిబ్బంది చెప్పుకొస్తున్నారు.